**SHARAT INDUSTRIES LIMITED**
CIN - L05005AP1990PLC011276
**Regd. Off. :** Feed Plant, Hatchery & Farm
Venkanna Palem Village, T.P. Gudur Mandal, Nellore - 524 002, Nellore Dist, A.P.
**Processing Plant :** Mahalakshmipuram Village, T.P. Gudur Mandal, Nellore - 524 002, Nellore Dist, A.P.
E-mail : accounts@sharatindustries.com, Website : www.sharatindustries.com

Date: 11th February 2026

**To,**
**Corporate Relationship Department,**
**BSE Limited**
**Phiroze Jeejheebhoy Towers**
**Dalal Street,**
**Mumbai- 400 001**

**Scrip Code: 519397**

Dear Sir/Madam,

**Sub: Newspaper Advertisement of the Un-Audited Standalone & Consolidated Financial Results for the Quarter and Nine Months ended 31st December 2025**

**Ref: Regulation 47 of SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulation, 2015**

The Board of Directors at the meeting held on 10th February 2026 has approved the Un-Audited Standalone & Consolidated Financial Results for the quarter and nine months ended 31st December 2025 and the results were published on 11th February 2026 in the following newspapers:

1. Financial Express – English – All India Edition
2. Visalandhra –Telugu – Nellore Edition

We are enclosing the paper cuttings of the same. Request you to take same on records

Thanking You,

Yours Sincerely,

For **SHARAT INDUSTRIES LIMITED**

GANESAN NILAKANATAN
Digitally signed by GANESAN NILAKANATAN
Date: 2026.02.11 14:14:51 +05'30'

**N. GANESAN**
**COMPANY SECRETARY & COMPLIANCE OFFICER**

**Corporate Off. :** Flat No. 4, 3rd Floor, Pallavi Apartments, No. 57/11, Old No. 29/TF4, 1st Main Road, HDFC Bank Compound, R.A.Puram, CHENNAI - 600 028. Contact No. : 044-24347867 / 24357868, E-mail : chennai@sharatindustries.com

**Nellore Off. :** 16-6-143, Opp. Manasa Apartment, Srinivasa Agraharam, Nellore - 524 001. Tel. No. : 0861 - 2331727 E-mail : hrd@sharatindustries.com

nine months ended December 31, 2025.
The aforementioned financial results along with Limited Review Reports issued by the Statutory Auditor of the Company are available on Company's website at https://eyantraventures.com/result-announcement/ and can also be accessed by scanning the Quick Response (QR) Code given below:

By Order of the Board
For EYANTRA VENTURES LIMITED
Sd/-
Vinita Raj Narayanam
Chairperson and Managing Director
DIN: 09319780

Place : Hyderabad
Date :February 10, 2026

By order of the Board
For IIFL Capital Services Limited
(Formerly known as IIFL Securities Limited)

R. Venkataraman
Managing Director
DIN: 00011919

Place : Mumbai
Date : February 10, 2026

# SHARAT INDUSTRIES LIMITED

CIN: L05005AP1990PLC011276
Regd Office: Venkannapalem Village, T.P.Gudur Mandal, Nellore District, AP Pin 524002.
Email ID: cs@sharatindustries.com, Website: www.sharatindustries.com, Mobile No: 88976 28787

## Statement of Un-Audited Standalone and Consolidated Financial Results for the Quarter and Nine Months ended 31st December 2025.

In compliance with the Regulation 33 of Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015 (SEBI Listing Regulations), the Board of Director of the Company at its meeting held on 10th February 2026 approved the unaudited standalone and consolidated financial results along with the Limited Review Report of the Statutory Auditors of the Company for the quarter and nine months ended 31st December 2025.

The aforesaid financial results along with Limited Review Report of the Statutory Auditors thereon are available in the Company's website **https://sharatindustries.com/wp-content/uploads/2026/02/Q3.pdf** and in the website of the BSE Limited **(www.bseindia.com)**

In compliance with Regulation 47 of the SEBI Listing Regulations we would like to inform you that the financial results of the Company can also be accessed by scanning the QR code given below:

For **SHARAT INDUSTRIES LIMITED**
Sd/-
**N. GANESAN**
**COMPANY SECRETARY & COMPLIANCE OFFICER**
**MEMBERSHIP NO: 8407**

Place: Nellore
Date:10th February 2026

# INDIQUBE SPACES LIMITED

INDIQUBE®
GROW YOUR BUSINESS

**(Formerly known as 'Indiqube Spaces Private Limited, Innovent Spaces Private Limited')**
CIN: L45400KA2015PLC133523
**Registered Office:** Plot # 53, Careernet Campus, Kariyammanna Agrahara Road, Devarabisanahalli, Outer Ring Road, Bengaluru 560103, Karnataka, India
**Phone:** +91 99000 92210, **E-mail:** cs.compliance@indiqube.com, **Website:** www.indiqube.com

## UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2025

The Board of Directors of **Indiqube Spaces Limited ("the company")** at the meeting held on Tuesday, February 10, 2026 approved the Unaudited Financial Results of the Company for the quarter and nine months ended December 31, 2025 **("the Results")**

The complete results with the Limited Review Report of the Statutory Auditors have been posted on the website of stock exchanges (www.bseindia.com and www.nseindia.com) and company's website at https://indiqube.com/investor/ and can be accessed by scanning the QR code.

For and on Behalf of the Board of Directors
**INDIQUBE SPACES LIMITED**
Sd/-
**Pranav Ayanath Kuttiyat**
Company Secretary and Compliance Officer
Membership No: A57351

Place: Bengaluru, Karnataka
Date: February 11, 2026

*Note: The above information is in accordance with Regulation 33 read with Regulation 47 (1) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015*

Adfactors 810/26

# BHARAT GEARS LIMITED

**Regd. Office & Works:** 20 K.M. Mathura Road, P.O. Amar Nagar, Faridabad-121003 (Haryana)
**Ph.:** +91 (129) 4288888
**E-mail:** info@bglindia.com **Web:** www.bharatgears.com **CIN:** L29130HR1971PLC034365




## STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTH PERIOD ENDED 31 DECEMBER, 2025

(₹ In lakhs)

| Sr. No. | Particulars | Quarter ended | | | Nine month period ended | | Previous year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 31.12.2025 (Unaudited) | 30.09.2025 (Unaudited) | 31.12.2024 (Unaudited) | 31.12.2025 (Unaudited) | 31.12.2024 (Unaudited) | 31.03.2025 (Audited) |
| 1. | Total income from operations | 18,934.82 | 20,474.07 | 14,207.70 | 57,388.68 | 47,266.71 | 64,753.19 |
| 2. | Profit/(Loss) for the period (before tax, exceptional and/or extraordinary items) | 341.70 | 956.11 | (1,263.16) | 1,518.22 | (1,636.20) | (1,290.37) |
| 3. | Profit/(Loss) for the period before tax (after exceptional and/or extraordinary items) | 341.70 | 956.11 | (1,263.16) | 1,518.22 | 47.57 | 393.40 |
| 4. | Profit/(Loss) for the period after tax (after exceptional and/or extraordinary items) | 256.84 | 722.21 | (1,029.49) | 1,143.69 | 147.48 | 318.81 |
| 5. | Total Comprehensive Income/(loss) for the period [Comprising profit/(loss) for the period (after tax) and Other Comprehensive Income/(loss) (after tax)] | 260.98 | 730.92 | (1,039.03) | 1,165.24 | 137.21 | 228.97 |
| 6. | Equity share capital | 1,535.51 | 1,535.51 | 1,535.51 | 1,535.51 | 1,535.51 | 1,535.51 |
| 7. | Other Equity as shown in the Audited Balance Sheet of the previous year | 9,753.39 | 9,753.39 | 9,524.00 | 9,753.39 | 9,524.00 | 9,753.39 |
| 8. | Earnings per share [Face value of ₹10/- each (*not annualised)] Basic and diluted (₹) | *1.68 | *4.70 | *(6.70) | *7.45 | *0.96 | 2.08 |

**Notes:**

1. The above is an extract of the detailed format of the quarter and nine month period ended 31 December, 2025 Unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter and nine month period ended 31 December, 2025 Unaudited Financial Results is available on the Stock Exchange websites (www.nseindia.com and www.bseindia.com) and Company's website (www.bharatgears.com).

For and on behalf of the Board of Directors
Sd/-
**SURINDER PAUL KANWAR**
**Chairman & Managing Director**
**DIN: 00033524**

**Place : Mumbai**
**Date : 10 February, 2026**

## వైభవంగా పోలేరమ్మ కు చిట్టేపల్లి గ్రామస్తుల పొంగళ్ళు



విశాలాంధ్ర - పొదలకూరు పొదలకూరు మేజర్ పంచాయతీ పరిధిలోని చిట్టేపల్లి గ్రామం మంగళవారం భక్తిశ్రద్ధలతో తళుక్కుమంది. గ్రామదేవత పోలేరమ్మకు గ్రామ పొంగళ్ల కార్యక్రమాన్ని ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి తర్వాత వచ్చే ఐదవ మంగళవారం నాడు ఏటా ఆనవాయితీగా జరిగే ఈ వేడుకకు గ్రామం అంతా పండుగ వాతావరణంతో నిండిపోయింది. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించిన బుట్టలతో చిట్టేపల్లి నుంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామస్థులు ఊరేగింపుగా పొదలకూరులోని అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. అక్కడ నైవేద్యాలను సమర్పించి, హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. బ ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, చిరంజీవి నాయుడు, గొర్ల వెంకటేశ్వర్లు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరుంధతీయ వాడలో స్వంత నిధులతో రోడ్డు మరమత్తులు



విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని గోనుపల్లి గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలని అరుంధతీయ వాడలో తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు ఈగ రాజారెడ్డి ఎనికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం రోడ్లు మరమ్మతులు గుర్తె ఉండడం వలన వాటిని మరమ్మతులు నిమి త్తం ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న టువంటి మార్గాలను తమ స్వంత నిధులతో చేయంచడం జరిగింది భవిష్యత్తులో కూడా ఇలాంటి పనులు చేయడానికి ఎల్లపుడు అందరికీ అందుబాటులో వుంటా నని ఈగ రాజారెడ్డి తెలియజేశా రు.గోనుపల్లి గ్రామంలో పెదలకు నెనున్నానంటు వారికి అన్ని విధా లుగా సేవలందిస్తున్న ఈగ రాజా రెడ్డి సేవలకు స్థానికులు అభినంద నలు తెలియజెసారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం: వామపక్ష నాయకులు




విశాలాంధ్ర-గూడూరు: ఈనెల 12వ తేది జరుగునున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని మంగళవారం రోజు నెల్లూరు జిల్లా గూడూరు లోని సి.ఐ.టి.యు కార్యాలయంలో మంగళవారం రోజు వామపక్ష పార్టీల నాయకులు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏ.ఐ.టి.యు.సి నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు సి.వి.ఆర్ కుమార్, నారాయణ , సి. ఐ.టి. యు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య లు మాట్లాడుతూ లేబర్ కోడ్ ల వలన కార్మికులకు పి.ఎఫ్ , ఈ.ఎస్. ఐ లు కూడా భవిష్యత్ లో నిర్వీర్యం అయ్యే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఎద్దేవా చేశారు. ఈ సమ్మెకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, సి.పి.ఎం గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్, ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , ఏ. ఐ.టి. యు.సి నియోజకవర్గ అధ్యక్ష , కార్యదర్శులు సి విఆర్ కుమార్ , నారాయణ , ముఠా వర్కర్ నాయకులు వెంకటయ్య , సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు పామంజి, మణి,మున్సిపల్ సంఘశీ నాయకులు ధారా కోటేశ్వరరావు,కెవిపిఎస్ నాయకులు ఏంబేటి చంద్రయ్య, సిఐటియు భవన నిర్మాణ సంఘం నాయకులు పుట్టా శంకరయ్య,ఎస్.కె.జిలాని, అంగనవాడి అధ్యక్ష, కార్యదర్శులు ఏ.ఇంద్రావతి,బి. ఎస్.ప్రభావతి,సెక్టార్ లీడర్ పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదు

### సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ బూత్ కమిటీ కన్వీనర్ బచ్చల సురేష్ కుమార్ రెడ్డి.



విశాలాంధ్ర - పొదలకూరు దేవదేవుడు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూలో ఎలాంటి కల్తీ జరగలేదని, సిబిఐ రిపోర్టులో పేర్కొన్నదని సర్వేపల్లి వైఎస్సార్సీపీ బూత్ కమిటీ కన్వీనర్ బచ్చల సురేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరులో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, ఫిష్ ఆయిల్ లాంటివి కల్తీ జరిగాయని కూటమి పెద్దలు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని సిబిఐ ఫైనల్ ఛార్జ్ షీట్ లో తేటతెల్లమైందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ పెద్దలు రసాయనాలు కల్తీ జరిగాయని ప్రజల మనోభావాలతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కోనం బ్రహ్మయ్య, కేతు రామిరెడ్డి, ఆకులూరు హేమంత్ కుమార్, చొప్ప రమేష్, వై శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి




విశాలాంధ్ర-రాపూరు:ఫిబ్రవరి 12 నా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యాలని ఐఎఫ్టి యు జిల్లా గౌరవాధ్యక్షులు డి పి పోలయ్య కార్మికులకు పిలుపు నిచ్చారు.కార్మికులను కట్టు బానిస లుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధా నాలను తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ ఐ.ఎఫ్. టి.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమా వేశం లో డి.పి పోలయ్య మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలు గు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025 విబి జిరాంజీ స్కీమును వెనక్కి తీసుకోవాలన్నారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం. కార్మిక.రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా జరిగే ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె ద్వారా నిరసన తెలియజేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకు లు కె.చెంగలరావు, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ బి.మమత, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు డి.నవకోటి, యం.అనీల్, వెంకటరమణయ్య, యం.అన్నా జయ్య , రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోపాదు రిజర్వాయర్ కల్వర్టు పనులను పరిశీలన



విశాలాంధ్ర-కొండాపురం ;;ఉదయగిరి నియోజకవర్గంలోని కొండాపురం మండలంలో తూర్పు ఎర్రబెల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్నటువంటి నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో సుమారు 13 లక్షల రూపాయలు మోపాడు రిజర్వాయర్ కాలువ కల్వర్ పనులను స్థానిక నేత, మండల క్లస్టర్ కో కన్వీనర్ వేముల బాలకృష్ణ మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా వేముల బాలకృష్ణ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలోని మోపాడు రిజర్వాయర్ పరిధిలోని కొండాపురం మండలం సంబంధించిన కాలువకు సుమారు 13 లక్షల రూపాయలు మంజూరు చేసి కాలవ ఆధునీకరణ పనులను, కల్వర్టు పనులను చేయడం ద్వారా స్థానిక గ్రామ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనేక ఏళ్లుగా కాలువ నీళ్లు ప్రవహిస్తున్నప్పుడు రైతులు నీటిలో నుంచి వెళ్లాలంటే రైతులు ఎరువులు తరలించాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రస్తుతం ఇరువురు ఎమ్మెల్యేల సహకారంతో కల్వర్టు నిర్మాణం ద్వారా శాశ్వత పరిష్కారం చూపారని తెలియజేశారు. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ ను పనులకు సంబంధించిన క్యూరింగ్ తదితర విషయాలు చర్చించి పలు సూచనలు తెలిపారు. ఈ కాలువ పరిధిలోని రైతులు తరపున ఇరువురు శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో తూర్పు ఎర్రబెల్లి గ్రామ పంచాయతీలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో చేపట్టి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ , హరీష్, శ్రీకాంత్, కొండయ్య, స్వామి దాసు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాలు

**- తిరుమల ఆచార సాంప్రదాయాల ప్రకారం నిర్వహణ - సమన్వయంతో సాఫీగా ఉత్సవాలు జరగాలని ఆదేశం**
**- బుధవారం నూతన ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం - కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి**




విశాలాంధ్ర-కావలి ఫిబ్రవరి 26 నుంచి మార్చి 8 వరకు మొత్తం 11 రోజుల పాటు వైభవోపేతంగా కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, వైద్య సేవలు, ప్రసాదం, అన్నదానం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బిలకూట క్షేత్రం కొండబిట్రగుంటలో వెలసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం కావలి ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి కావలి ఆర్డీఓ సన్నీ వంశీ కృష్ణ అధ్యక్షత వహించగా, కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశంలో హాజరై, ఉత్సవాల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాల కాలమంతా శాఖల మధ్య సమన్వయం కీలకమని, ఆర్డీఓ సూచనల మేరకు ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని కోరారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు తిరుమల దేవస్థాన ఆచార, సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఇప్పటికే దేవస్థానంలో రథశాల, కోనేరు, మెట్లు, కళ్యాణ మండపం వంటి అభివృద్ధి పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఫిబ్రవరి 21న ప్రారంభోత్సవాలు నిర్వహించి, ఫిబ్రవరి 26 ఉదయం 7 గంటలకు గిరి ప్రదక్షిణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది గతం కంటే భిన్నంగా వైభవంగా జరుగనున్నాయని తెలిపారు. లక్షలాది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని కృపకు పాత్రులు కావాలని కోరారు. దేవస్థానానికి సంబంధించి నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఉదయం 9:12 నుంచి 10:17 గంటల మధ్య జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరవుతారని తెలిపారు. అలాగే శ్రీరామ్ మాల్యాద్రి ని ట్రస్ట్ బోర్డు చైర్మన్గా నియమించినట్లు, వారి ఆధ్వర్యంలోనే ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు ఎండోమెంట్ శాఖ సహకారంతో నిర్వహించబడతాయని వెల్లడించారు. 11 రోజుల బ్రహ్మోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో జరగాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు..

## రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై కలెక్టర్‌కు వినతి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి




విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కోవూరు నియోజకవర్గ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హిమాన్షు శుక్లాతో చర్చించారు. ధాన్య సేకరణ సందర్భంగా రైతులు ఎదుర్కుంటున్న పలు సమస్యలను ఆమె జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఆమె జిల్లా కలెక్టర్కి మెమరాండం సమర్పించారు. ధాన్య సేకరణ సందర్భంగా నియమించే టెక్నికల్ అసిస్టెంట్ల స్థానంలో రైతుల సమస్యలపై అవగాహన వున్న విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు. ధాన్య సేకరణలో కీలక పాత్ర పోషించే సహకార సంఘాలకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ 2021వ సంవత్సరం నుంచి పెండింగ్లో ఉందని సకాలంలో చెల్లించేలా చొరవ తీసుకోవాలని కోరారు. సివిల్ సప్లై వారు కమీషన్ చెల్లించని కారణంగా సహకార సంఘాల నిర్వహణ భారంగా మారిందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కలెక్టర్కి తెలిపారు. సివిల్ సప్లయ్ అధికారులు రైతులకు సకాలంలో ఖాళీ గోనె సంచులు అందచేసేలా ఆదేశించాలన్నారు. ధాన్యం రవాణా పరంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏర్పాట్ల కోసం నెల ముందుగానే సహకార సంఘాలకు అడ్వాన్స్ కమీషన్ చెల్లించాలని కోరారు. దీంతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిని పూర్తయ్యేలాసహకరించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభ్యర్థనతో వెంటనే స్పందించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా కోవూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక సహకార సంఘాలకు చెల్లించాల్సిన 6 కోట్ల 89 లక్షల 98 వేల 544 రూపాయల పాత బకాయి లను త్వరగా చెలియించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ని ఆదేశించా రు. సివిల్ సప్లై అధికారులతో సమన్వయం చేసుకొని ఖాళీ గోనెసంచులు,ధాన్యంరవాణా తదితరసమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో మండల వ్యవసాయ అధికారిణి అనిత, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, రాష్ట్ర ఎం ఎస్ ఎం ఇ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్రనాయుడు, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఇంతా మల్లారెడ్డి, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల కల్తీ లడ్డు బాధ్యులను కఠినంగా శిక్షించాలి



విశాలాంధ్ర-ముత్తుకూరు తిరుమల కల్తీ లడ్డు వ్యవహారంలో బాధ్యులైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడుడిమాండ్ చేశారు. ఏం సి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని తో కలిసి మండలంలోని కప్పల దురువు లో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకల్తీ లడ్డుగత ఐదేళ్ల వైసిపి పాలనలో అధికారం ఉంది కదా అని చెప్పి హిందూ దేవాలయాల పవిత్రతను కాలరాసే విధంగా చేశారన్నారు.రథాలను తగలబెట్టడం, దేవుడి విగ్రహాల తలలు నరకడం, వెండి సింహాలను తస్కరించడం చివరికి ఎంతో పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో లడ్డుకు వినియోగించేటువంటి నెయ్యి అనేదే లేకుండా పామాయిల్ మరియు నెయ్యి వాసన వచ్చే ఇతర కెమికల్స్ తో లడ్డు ప్రసాదాన్ని తయారు చేసి భక్తులకు పంపిణీ చేయడం వంటి పాపాలను చేశారన్నారు.తప్పు జరిగిందని సిట్ వివరణ ఇచ్చినా సరే ఇంకా బుకాయిస్తూ బూటకపు మాటలు చెబుతూ మీడియా సమావేశాలు పెట్టి హిందువుల యొక్క మనోభావాలను దెబ్బ తీసే విధంగా వైసిపి నాయకులు ప్రవర్తించడం మంచిది కాదన్నారు.ాఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, బోలా అశోక్, దగ్గోలు సుమన్, కావలి మస్తాన్, శివరాత్రి సందీప్, ఏలికం గిరీష్,తెలుగుదేశం పార్టీ నాయకులు మేకల సాయి కృష్ణ, జనసేన నాయకులు కరణం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను సొసైటీలలో సభ్యులను చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర-కలువాయి: మండలకేంద్రం కలువాయి లోని పశువైద్యశాల నందు మంగళవారం ఏడి గురుజయంతి ఆధ్వర్యంలో గొర్రెల పెంపకదారుల సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఐ ఎస్ డి పి సహాయ సంచాలకులు డాక్టర్ మాధవి లత హాజరయ్యి. గొర్రెల పెంపకదారులు ఆర్థిక అభివృద్ధి ఎలా పొందాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గొర్రెల పెంపకదారుల సొసైటీలకు మహిళా సభ్యులను నమోదు చేయడానికి సమావేశం అయ్యామని జిల్లా మొత్తం 3వేల మంది మహిళలను గొర్రెల పెంపకదారుల సొసైటీలో సభ్యులను చేయడమే లక్ష్యం అని, అదేవిధంగా 150 పశు ఔషధి విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపూరు పశు వైద్యశాల ఎడి సురేష్ డాక్టర్ లు జయప్రకాష్, కృష్ణ ప్రసాద్, చక్రవర్తి, మూడు మండలాల గొర్రెల సొసైటీ సభ్యులు ,టిడిపి మండలాధ్యక్షులు చల్లా రఘురామి రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సివిడ్ కల్చర్ ప్రారంభం



విశాలాంధ్ర - ముత్తుకూరు: సముద్రంలో సివిడ్ కల్చర్ను మంగళవారం ప్రారంభించినట్లు ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ చాన్ భాషా తెలిపారు. సముద్రంలో నాచు పెంపకంకు అవసరమైనటువంటి రెండు ర్యాఫ్తులను తయారుచేసి సముద్రంలో అలలకు అవతలగా మర తెప్పలలో వెళ్లి వాటిని సముద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే దీనిపైన స్థానిక మత్స్యకారులకు మహిళలకు, డిఆర్డిఏ సహకారంతో పొదుపు మహిళలకు దీనిపైన శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సముద్రపు నాచు ప్రస్తుతం 20 కిలోలను వేయడం జరిగిందన్నారు. మత్స్యకార మహిళలకు ఇదొక జీవన ప్రమాణాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ ధన్ పాల్, అసోసియేట్ ప్రొఫెసర్ నీరజ, డిఆర్డిఏ డిపిఎం మధుసూదన్, ఏపిఎం నాగేంద్రప్రసాద్, నిర్మల, సీసీ సరోజ, మెరైన్ కావలి ఎస్సై రవి స్కంద, సచివాలయ మత్స్య శాఖ సహాయకులు సమీర్,స్వాతి కృష్ణపట్నం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కాపులు కూడా పాల్గొన్నారు.

కార్మికులను బానిసలుగా చేసే

## నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి




విశాలాంధ్ర-కావలి : విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కావలి మున్సిపల్ కార్యాలయంలో దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ను విడుదల చేసిన యూనియన్ అధ్యక్ష కార్యదర్శి ఎండ్లూరి ఆదినారాయణ తన్నీరు వెంకటేష్.. కార్పొరేట్ ఒత్తిడితో పాలకవర్గం లేబర్ కోడ్స్ అమలులోకి తెచ్చిందని కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి కార్మిక చట్టాలు అడ్డంగా ఉన్నాయని నెపంతో లేబర్ కోర్స్ తీసుకొచ్చిందని కార్మిక హక్కులను తొలగించడమే లేబర్ కోడ్స్ ప్రధాన ఉద్దేశమని పని గంటలు 8 నుంచి 12 వరకు మార్చారని కనీస వేతనం రూ 30000 చెల్లించాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన పథకం వి ఓ ఏ ఆర్పీ తదితర వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని చెయ్యాలని రైతు పంటలకు గిట్టుబాటు ధర కవులు రైతులకు గుర్తింపు కార్డులు రుణాలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో మార్పులు రద్దు చేయాలని పట్టణ ప్రాంతంలో అమలు చేయాలని 200 రోజులు పని కల్పించాలని సిపిఎస్ రద్దు పాత ఫంక్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈపీఎఫ్ కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని స్కేల్ తదితర ఉద్యోగుల దగ్గర చేయాలని దేశ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లీ అంకయ్య ఏ నాగరాజ వై ప్రభావతి వి శ్రీలక్ష్మి కంకణాల లక్ష్మమ్మ మోహన్ కే వేణు వి శీను తదితరులు పాల్గొన్నారు

## మేధో సంపత్తి హక్కులపై తీసుకున్న చర్యలేంటి?

### లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు దేశంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరిగిన నేపథ్యంలో మేధో సంపత్తి హక్కులపై దాని ప్రభావం అంచనాకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. మంగళవారం ఈ అంశంపై పలు ప్రశ్నలు వేశారు. ప్రభావాన్ని అంచనా వేయడానికి నిర్వహించిన సమీక్షలు, ప్రభుత్వ అధ్యయనాలు, క్రియేటర్స్, ఆవిష్కర్తలు, రైట్ హోల్డర్స్ వంటి వారు ఎదుర్కొంటున్న నష్టాలపై ఆరా తీశారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని మేధో సంపత్తి హక్కుల చట్టానికి ఏవైనా సవరణలు, సంస్కరణల ప్రతిపాదనలపై వివరాలు కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానమిచ్చారు. సిఫార్సులు చేయడం, విశ్లేషణ ఆధారంగా ఒక వర్కింగ్ పేపర్‌ను తయారు చేసి డిపార్ట్‌మెంట్ ప్రచురిస్తుందని వివరించారు.

## లేబర్ కోడ్స్ రద్దుకోసం సమ్మె




విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: కార్మిక హక్కులను కాల రాసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మికులపాలిటీ ఉరితాళ్ళు వంటి నాలుగు లేబర్ కోట్లను రద్దుకై సిఐటియు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున పిలుపునిచ్చారు. జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార జాత మంగళవారం బుచ్చిరెడ్డిపాళెం చేరింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసేనాలుగు లేబర్ కార్డులను రద్దుయాలన్నారు. రైతుల పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఆశాలు, అంగన్వాడీలు, భోజనం కార్మికులు, ఆర్పీలు ఇతర స్కీమ్ వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలన్నారు. కనీస వేతనం 26 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే పేరుకుపోయిన బకాయిలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోలగట్ల సురేష్, మారుబోయిన రాజ సిఐటియు మండల అధ్యక్షులు దాసరి రాజయ్య, ఆటో యూనియన్ నాయకులు ఖాజా రసూల్, శివ, బాలయ్య, భాష, వెంకీ, శ్రీనివాసులు, మాధవయ్య సిఐటియు ఆటో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డియం



విశాలాంధ్ర-కావలి: బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి 1గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ డి ఆదినారాయణ తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు 9959225643 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని , వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు . గత డయల్ యువర్ డియం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించమని ఆయన వివరించారు . కావున తమ డిపో పరిధిలోని కావలి , జలదంకి , కలిగిరి , బోగోలు, కొండాపురం , దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

## హద్దులు చూపించండి: రైతుల ఆవేదన



విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలం కలువాయి గ్రామములో గల పట్టా నెంబర్ 233 లోని సర్వేనంబర్ 794, 798 లలోని ఉమ్మడి ఆస్తికి సంబంధించి ఎఫ్ నైన్ ను మాకిరెడ్డిశ్రీనివాసులురెడ్డి తిరుమలరెడ్డిబ్రహ్మారెడ్డి, మునమల దయాకర్ రెడ్డిఅను వారికీ సంబంధించి వారసత్వంగా లభిస్తున్నటువంటి పొలమునకు హద్దులు చూపించమని కోరగా మంగళవారం కలువాయి సచివాలయం - 1 సర్వేయర్ మరియు మండల సర్వేయర్ ఇరువురూ వచ్చి పొలమును పరిశీలన చేసి మాకు ఎఫ్ లైన్ కట్టిన సర్వేనంబర్లలో కొంత పొలం కలువాయమ్మనగర్ అనే లేఔట్ లో ఉన్నది అని, మరి కొంత భూమి లేఔట్ అవతల వైపు ఉన్నదని , దానికి సంబంధించిన మిగతా భూమి ఎక్కడ ఉందో మీరే చూపించాలని అధికారులు తెలిపారు. దీనిపై సర్వే కట్టిన భూ యజమానులు మరియు చుట్టుపక్కల పొలమునకు సంబందించి భూ యజమానులు మాకు తెలియకుండా నోటీసులు ఇవ్వకుండా ఎలా మీరు గతంలో సర్వే చేశారు అని నిలదీయగా వారు దీనిపై ఎటువంటి జవాబు ఇవ్వకుండా వెళ్ళిపోయారు అని ఈ సర్వే మేము చేయలేము మీరు కట్టిన కట్టిన చలానా ను రిజెక్ట్ చేస్తామని వెళ్ళిపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు , ఇలా చలానా కట్టిన భూమిని చూపించని అధికారులపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తగిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.


## శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

(CIN: L05005AP1990PLC011276)
రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి.గూడూరు మండలం,నెల్లూరు జిల్లా, ఏపి-524002,
ఇ-మెయిల్ ఐడి: cs@sharatindustries.com, వెబ్‌సైట్ :www.sharatindustries.com, మొబైల్ నం: 88976 28787

**31 డిసెంబరు, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలం కొరకు ఆడిట్ చేయబడని స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల ప్రకటన**

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్స్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 (సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్)యొక్క రెగ్యులేషన్ 33కి లోబడి డిసెంబరు 31, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలం కొరకు కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్ల యొక్క పరిమిత సమీక్ష నివేదికతో పాటు ఆడిట్ చేయబడని స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను 10 ఫిబ్రవరి, 2026న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదించడమైనది.
చట్టబద్ధ ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ https://sharatindustries.com//wp-content/uploads/2026/02/Q3.pdf మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com)లో అందుబాటులో ఉన్నవి.
సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 47కు లోబడి కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలను ఈ కింద ఇవ్వబడిన **క్యూఆర్** కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా పొందవచ్చునని మేము మీకు తెలియజేయడమైనది.

ప్రదేశం : నెల్లూరు
తేదీ : 10 ఫిబ్రవరి, 2026

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున
సం/-
ఎన్.గణేశన్
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ అధికారి
మెంబర్‌షిప్ నం.: 8407